
జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

సోమవారం 21 అక్టోబర్ 2024









# మోసకారి సర్కారు

- 'రైతుభరోసా' పేరిట ముమ్మాటికీ మోసమే చేసింది..
- అప్పుడు ఎకరానికి రూ.15 వేలు అందిస్తామన్నారు..
- ఇప్పుడు మొత్తానికే ఎగనామం పెడుతున్నారు..
- గడిచిన 'వానకాలం' పంటల పెట్టుబడి సాయం ఇవ్వబోమంటున్నారు..
- 'తుమ్మల' వ్యాఖ్యలపై భగ్గుమన్న రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు
- రెండు సీజన్ల సాయం రూ.15 వేలు ఒకేసారి ఇవ్వాలని డిమాండ్
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, ప్రదర్శనలు, రాస్తారోకోలు
- మణుగూరులో పోలీసుస్టేషన్‌కు బీఆర్ఎస్ నాయకుల తరలింపు

4లో

# పిలిస్తే పలుకుతాం....!



- 24 గంటలూ అందుబాటులోనే ఉంటాం.
- ఖమ్మం, పాలేరు రెండూ కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయ్
- బాధితులు ఏ క్షణమైనా తలుపుతట్టొచ్చు
- పాలేరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పొంగులేటి బాధ్యత
- కేబీఆర్ నగర్ పర్యటనలో దయాకర్ రెడ్డి


3

# నూతన కాలనీలు, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత

- ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి
- అర్హులైన ప్రతి కుటుంబానికి వరద సహాయం అందిస్తాం
- 16వ డివిజన్ లో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. 16వ డివిజన్ శ్రీరామ్ నగర్ రోడ్డు నంబర్ 13లో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. - మిగతా3లో



# కనీస వేతనాలు ఇవ్వకుండా ఆశాలతో వెట్టిచాకిరి తగదు... మల్లూరు

## ఘనంగా ఆశా వర్కర్స్ యూనియన్ మహాసభ!

## సిఐటియు జెండా ఆవిష్కరణ చేసిన అరుణ!



వేంసూరు అక్టోబర్20 ప్రజా జ్యోతి. : గ్రామాలలో, పట్టణా లలో,నగరాలలో క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ ఆరోగ్య సేవలు,శానిటేషన్ సేవలు ప్రజలకు అందిస్తున్న ఆశా వర్కర్స్ కు కనీస వేతనాలు ఇవ్వకుండా పాలకులు వెట్టిచాకిరి చేయిస్తున్నారని తగదని,పోరాటాలు చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.ఆదివారం మండల కేంద్రంలోని ఏర్ర రామయ్య భవనంలో అరుణ,స్వాతి,రాజేశ్వరి ల అధ్యక్షతన ఘనంగా జరిగిన సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ మండల 05 వ మహాసభలో పాల్గొన్న మల్లూరు మాట్లాడుతూ రోజుకు 8 గంటలు సబ్ సెంటర్స్ లో, పి.హెచ్.సి.లలో ఆశాలకు డ్యూటీలు వేయడం సరి కాదని,వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు వున్న లేకున్నా ఆశాలు వుండాలనే నిబంధన దుర్మార్గమని,జాబ్ చార్ట్ లో లేకున్నా ఆన్లైన్ పనులు చేయించడం,పారితోషకాలు లేని పనులు చేయించడం సరికాదని,ఆదివారం సెలవు దినం అయినప్పటికీ ఉపాధిహామీ సామాజిక తనిఖీ,గ్రామ సభలలో ఆషాలకు డ్యూటీ లు వేయడం,ఎడాదికి ఇన్ని గర్భిణీ స్త్రీలకు ప్రసవం ఇన్ని చేయించాలని,రెగ్యులర్ ఉద్యోగులకు పెట్టకుండా ఆశాలను వేధించడం లాంటిచర్యలు మానుకోవాలని,ప్రైవేటు ఆసుపత్రులకు,అనుమతులు ఇవ్వకుండా ఉంటే ప్రభుత్వాసుపత్రులుకు రోగులు వస్తారని ముందు పాలకులు ఆ దిశగా ఆలోచించాలని ప్రభుత్వ వైద్య రంగాన్ని బలపర్చాలని అన్నారు.ముందుగా సీఐటీయూ జెండాను కార్యదర్శి కొట్టే అరుణ ఆవిష్కరణ చేశారు.ముగింపులో పలు సమస్యలపై తీర్మానాలు చేశారు అట్టి తీర్మానాలను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు.ఈ మహాసభలో:- 09 సబ్ సెంటర్స్ పరిధిలో పని చేస్తున్న ఆశాలు అరుణ,స్వాతి,రాజేశ్వరి,హిమాంజలి,మేరి,వెంకటమ్మ,సువార్త,పద్మ,యశో ద,మంగమ్మ,రాణి,లక్ష్మి లతో పాటు మరో 23 మందిపాల్గొన్నారు.

# అయ్యప్ప ఆశీస్సులు అందరు పై ఉండాలి...ఎంఎల్ఏ మట్టా.



సత్తుపల్లి అక్టోబర్20 ప్రజా జ్యోతి. : మండల పరిధిలోని గౌరీ గూడెం గ్రామంలో విజయదుర్గ అయ్యప్ప స్వామి ఆలయంలో మహా పడిపూజ శనివారం రాత్రి ఏర్పాటు చేయగా,ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఆమెను ఘనంగా స్వాగతం పలికి,ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 40 రోజులు మాలధారణ ధరించి, దీక్ష చేపట్టి,అన్నిటినీ పక్కన పెట్టి కఠోర దీక్ష పాల్గొనటం విశేషమని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరు పై మెండుగా ఉండాలని కోరారు. అనంతరం మహా పడిపూజ కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప స్వామిని పాటలతో, భజనలతో ఆ ప్రాంగణం మొత్తం మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలోస్వాములు,భక్తులు పాల్గొన్నారు

# వీడిన హత్య కేసు మిస్టరీ





కల్లూరు అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి): ఈనెల 15న కల్లూరు నుంచి లక్ష్మీపురం వెళ్లే దారిలోని పుల్లపుకుంట చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభించిన విషయం తెలిసిందే.ఈ కేసు మిస్టరీ వీడింది.మృతురాలు చంద్రుగొండ మండలం మద్దికూరు గ్రామానికి చెందిన నారాయణపేట నరసమ్మ (52)గా గుర్తించారు.ఈ కేసుకు సంబంధించి కల్లూరు ఏసీపీ అనిశెట్టి రఘు తెలిపిన వివరాల ప్రకారం కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన భూక్య ప్రసాద్,ఆంధ్ర రాష్ట్రం నెల్లూరు జిల్లా సంఘం మండలం చెల్లాయపాలెం గ్రామానికి చెందిన మల్లేశ్వరి కలిసి నరసమ్మను హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.నిందితులను అరెస్టు చేశారు.ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన భూక్య ప్రసాద్ కు సుమారు 20 సంవత్సరాల క్రితం పాయపూరు గ్రామానికి చెందిన కళ్యాణితో వివాహమైంది.10 సంవత్సరాల క్రితం భార్యను వదిలివేసి ఒంటరిగా ఉంటూ కరెంటు పని చేసుకొని జీవిస్తున్నాడు.

కరెంటు పని నిమిత్తం నాలుగు సంవత్సరాల క్రితం కొత్తగూడెంకు వెళ్లగా అక్కడ నరసమ్మ అనే యువతి పరిచయం అయింది. అనంతరం ఆమెను పెళ్లిచేసుకున్నాడు.ఈ క్రమంలో ప్రసాదు కరెంటు పని నిమిత్తం సంవత్సరం క్రితం నెల్లూరు వెళ్లగా చెల్లాయపాలెం గ్రామానికి చెందిన మల్లేశ్వరితో పరిచయం ఏర్పడి ఆమెను కూడా వివాహం చేసుకున్నాడు.ఈ విషయం తెలుసుకున్న నరసమ్మ ప్రసాద్ తో గొడవ పడింది.గ్రామంలోని పెద్దలకు చెప్పి పంచాయితీ పెట్టి పరువు తీస్తానని బెదిరించింది.ఐనా వినకపోవడంతో ప్రసాద్ పై నరసమ్మ కల్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసింది.దాంతో మల్లేశ్వరి,ప్రసాద్ భయపడ్డారు. ఎప్పటికైనా నరసమ్మతో తమకు ఇబ్బంది అవుతుందని,ఆమెను హతమార్చాలని మల్లేశ్వరి,ప్రసాద్ పన్నాగం పన్నారు.ఈ క్రమంలో సెప్టెంబర్ 29న ప్రసాద్,మల్లీశ్వరి కల్లూరు వచ్చారు.మల్లేశ్వరి ముందుగా స్థానిక మామిడి తోటలో కాపుకాసి ఉండగా నరసమ్మను ప్రసాద్ ఫోన్ చేసి అక్కడికి రప్పించాడు.అక్కడ ఆమె కణతపై బలంగా కొట్టాడు.ఆమె కిందపడిపోగానే మల్లేశ్వరి చీరతో ఉరివేసి హతమార్చారు. అనంతరం నరసమ్మ మృతదేహాన్ని మామిడి తోట పక్కన గల పుల్లపుకుంట చెరువులో పడేశారు. ఈ క్రమంలో ఈ నెల 15న పుల్లపుకుంట చెరువులో గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేశారు.విచారణ చేపట్టిన పోలీసులు నరసమ్మ కనిపించకుండా పోయిందని గుర్తించారు.అనంతరం ప్రసాద్ ఇంటికి వెళ్లగా ఎవరూ లేకపోవడంతో ఆయన్ని పోలీస్?స్టేషన్?కు రమ్మనమని పోలీసులు గ్రామస్తులకు చెప్పి వెళ్లారు.అయినా ప్రసాద్? రాకపోవడంతో నిఘా పెట్టారు.ఈ క్రమంలో భయపడిపోయిన ప్రసాద్, మల్లేశ్వరి ఆదివారం పోలీస్?స్టేషన్?లో లొంగిపోయారు.తామే హతమార్చామని నేరం ఒప్పుకున్నారు.దాంతో వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఏసీపీ తెలిపారు. తక్కువ సమయంలో కేసును ఛేదించిన పెనుబల్లి రూరల్ సీఐ ముత్తు లింగయ్యను,ఎస్సై ఎస్కే షాకీర్,సిబ్బందిని ఏసీపీ రఘు అభినందించారు.

# ధర్మయ్య చిత్రపటానికి నివాళు లర్పించిన మంత్రి తుమ్మల.



సత్తుపల్లి అక్టోబర్20 ప్రజా జ్యోతి.: పట్టణంలోని గుడిపాడ్ రోడ్డుకు చెందిన చీకటి ధర్మయ్య అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందినాడు. విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతిగల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. అదేవిధంగా పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకుడు గాదె సత్యం అనారోగ్యంతో బాధపడుతుంటే మంత్రి ఆయన ను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ,చల్లగుండ్ల నరసింహారావు,టోపీ శ్రీను, కిలారు వెంకటేశ్వరరావు, మారుతి సూరిబాబు తదితరులు ఉన్నారు.

# నీట్ విద్యార్థికి 32 వేల ఆర్థిక సహాయం.




లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శివ భార్గవి కి ఆర్థిక చేయూత.

సత్తుపల్లి అక్టోబర్20 ప్రజా జ్యోతి.: పట్టణంలోని గుడిపాడు రోడ్డుకు చెందిన శివ భార్గవి నీట్ లో ఉచిత ఎంబీబీఎస్ సీటు సంపాదించడంతో, నిరుపేద కుటుంబం కావడం వల్ల ఖర్చులకు,ఇతర అవసరాలకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న లైన్స్ క్లబ్ బాధ్యులు ఆదివారం హాస్టల్ ఫీజు నిమిత్తం రూ 32 వేల రూపాయలను స్థానిక కళాభారితి లో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు పెనుగొండ రమేష్,డిస్టిక్ కో ఆర్డినేటర్ గంగ్ర సోమిరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అయినా నీట్ లో సీటు సంపాదించడం అదృష్టమని,అలాంటి వారికి మా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందించడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఉమామహేశ్వర రెడ్డి,ట్రెజరర్ గోగడ రవి,పిడిజి దారా కృష్ణారావు,జక్కం ప్రసాద్, జివి లింగారెడ్డి,తోట రమేష్, దొడ్డ కృష్ణయ్య,కొత్తూరు రాజా,రమణ,శివాజీ, అప్పారావు,మాధురి మధు, డాక్టర్ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిలిస్తే పలుకుతాం....!

**పాలేరు అక్టోబర్ 20 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం 24గంటలూ తాము అందుబాటులోనే ఉంటామని ఏ క్షణం వారు పిలిచినా పలుకుతామని ఖమ్మం, పాలేరులోని రెండు క్యాంపు కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొచ్చని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. పలు రకాల సమస్యలతో బాధపడుతూ నిత్యం ఎంతోమంది బాధితులు పొంగులేటి కార్యాలయ తలుపుతడుతున్నారని వెంటనే న్యాయపరమైన సమస్యలన్నింటికీ తక్షణమే పరిష్కారం చూపించి పంపిస్తున్నామని దయాకర్ రెడ్డి తెలిపారు. వరదలు వచ్చినప్పుడు ఇబ్బందులకు గురైన ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలోని కేబీఆర్ నగర్ రెండు, మూడు కాలనీల్లో దయాకర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ప్రస్తుతం వారి స్థితిగతులను పరిశీలించారు. కాలనీలో వేయాల్సిన రోడ్లు, డ్రైనేజీ తదితర వివరాలను స్థానిక నేతలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వాటిని మంత్రి పొంగులేటి చొరవతో నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు మంత్రి పొంగులేటి సొంతిల్లని కంటికి రెప్పలా కాపాడుకుంటారని హామీ ఇచ్చారు. నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో కొత్త పుంతలు తొక్కించాలనే ధ్యేయంతో మంత్రి పొంగులేటి ముందుకు సాగుతున్నారని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతీ కాలనీకి రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తారని తెలిపారు. ఇక్కడి ప్రజల సంక్షేమ బాధ్యత ఆయనదేనని ఎవరూ కూడా అధైర్యపడ్సాన అవసరం లేదని పేర్కొన్నారు. అనంతరం డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన ఓ ఉపాధ్యాయురాని సన్మానించారు. పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలు, ఇతర శుభకార్యాక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, అజ్మీరా అశోక్ నాయక్, బాణోతు కిషోర్ నాయక్, బాణోతు దివ్య, బాణోతు హరి, ధరావత్ నారాయణ, బాణోతు సాయి, గుగులోత్ శ్యామ్ తదితరులు ఉన్నారు.

# ఉద్యోగుల సమారాధన నభూతోనభవిష్యత్

## జె ఏ సి సెక్రటేరీ జనరల్ఏలూరి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : నవంబర్ నెల 3వ తేదీన ఖమ్మం లో జరపతలపెట్టిన సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి జి ఇ జె ఏ సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కోరారు. ఆదివారం టి ఎన్ జి ఓస్ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల ఉద్యోగుల సమ్మేళనం ప్రధాన్యత వివరించారు. ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించే సామూహిక సకల ఉద్యోగుల సమ్మేళనంలో ప్రస్తుతం జరుగుతున్న కుల, మత వనబోజనాలకు అతీతంగా కుల, మత, ఉన్నత, కింద స్థాయి ఉద్యోగులనే తారతమ్యం లేకుండా ఐక్యంగా కలిసి మెలిసి జరుపుకుంటారని తెలిపారు. వనబోజనాల కార్యక్రమంతో పాటుగా రాష్ట్ర స్థాయిలో పేరున్న కళాకారులతో శాస్కృతిక కార్యక్రమాలు, వివిధ విభాగాల్లో పలురకాల క్రీడా పోటీలు మహిళలు, పురుషులకు విడివిడిగా నిర్వహిస్తున్నమన్నారు. ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాల నుండి జె ఏ సి నాయకులు పాల్గొంటారని చెప్పారు. వివిధ జిల్లాలో పనిచేస్తున్నప్పటికీ పరిసర జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ నివాసాలని ఖమ్మం లో ఏర్పాటు చేసుకున్నందున కార్యక్రమానికి సుమారు 10 నుండి 15 వేల మంది హాజరావుతారని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అలాగే జె ఏ సి లో భాగస్వామ్యం కలిగిన రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఉన్న ఉద్యోగ సంఘాల నాయకులు, భాద్యులు ఈ కార్యక్రమానికి హాజరావుతున్నారని ఆఫీస్ సభార్డినేట్ నుండి గెజిటెడ్ ఉద్యోగాల్లో ఉన్న వారు వారి, వారి కుటుంబాలతో అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు. ఇంచార్జీల నియామకందీన్ని విజయ వంతం చేసేందుకు అన్ని విభాగాలకు ఇంచార్జీలు నియమించిన్నట్లు చెప్పారు. అతిదుల స్వాగతం, పార్కింగ్, భోజనాలు, అతిధులకు వసతి, సంస్కృతిక విభాగం ఏర్పాట్లు, అతిదుల సన్మానం వంటి భోజనాల్లో శాఖహారం, నాన్ వెజ్, పూజ వంటి 20రకాల విభాగాలకు ప్రత్యేకంగా ఒక్కోదానికి నలుగురేసి ఇంచార్జీలను నియమించినట్టి అయన వివరించారు.నభూతోనభవిషత్ఖమ్మం లో




సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో జరపతలపెట్టిన సకల ఉద్యోగుల సమ్మేళనం యావత్ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని ఏలూరి పేర్కొన్నారు. అన్ని డిపాట్టుమెంట్లు ఇందులో భాగస్వామ్యం అవుతునందున కింది స్థాయి నుండి ఉన్నత స్థాయి ఉద్యోగులు కుటుంబాలతో పాటుగా హాజరావుటారని ఈ కారణా%శీ%ముగా కార్యక్రమం విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2018 లో ఇలాంటి కార్యక్రమంలో విజయవంతమైందని అలాంటి కార్యక్రమం ఏడే ళ్ల తర్వాత జరుగుతోందని ఉద్యోగులంతా విజయవంతం చేయాలని అత్యంత పట్టుదలతో ఉన్నారని ఇది జిల్లా ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనమని చెప్పారు... ఈ కార్యక్రమంలో జె ఏ సి నాయకులు కొణిదెన శ్రీనివాస్, జమ్మి ఎస్ జయపాల్, గుంటుపల్లి శ్రీనివాస్, కాస్తాల సత్యనారాయణ, ఎం వేలాద్రి, మల్లెల రవీంద్ర, రాజేష్, కొమరగిరి దుర్గాప్రసాద్, చందాకాని రమణ యాదవ్ , శ్రీధర్ సింగ్, బుసా చంద్రశేఖర్, గంగవరపు బాలకృష్ణ, వల్లపు వెంకన్న, ఎర్రా రమేష్, పి నాగేశ్వరరావు, డాక్టర్ రత్నాకర్, దేవరకొండ సైదులు, మట్టా శ్రీను, కె కృష్ణారావు, విజయ్, శ్రీనివాసరావు, ఏలూరి కొనార్, తాళ్లూరి శ్రీకాంత్, సగ్గుర్తి ప్రకాష్, జంగం లక్ష్మణరావు, పెద్దినేని రాధాకృష్ణ, రవిచంద్ర,ఆంజనేయులు, బిక్కునాయక్, వెంటేశ్వర్లు, వేణు, లలిత కుమారి, వీణా కుమారి, సుమమాలిని, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాలనీలు, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత

-మొదటిపేజీ తరువాయి

నిధులు ఒక కోటి 95 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేసారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీన ప్రాంత గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి అన్నారు.

ఖాళీ స్థలాల్లో నీరు నిలవడం కారణంగా కాలనీవాసులు దోమలు, చెత్తతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా యజమానులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని, సంబంధిత భూ యజమానులు స్పందించని పక్షంలో నోటీసులు జారీ చేయాలని మంత్రి మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు.

మనల్ని నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేసే దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయాల్సి ఉంటుందని, వరదల కారణంగా ముంపు గురైన ఇండ్లకు ఇప్పటి వరకు కొంత మందికి పరిహారం అందలేదని దరఖాస్తులు వచ్చాయని, నిజంగా పేదలు ఉండి ముంపుకు గురై ఉంటే సర్వే నిర్వహించి పరిహార సహాయం అందజేస్తామని అన్నారు.

గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎగ్గొట్టిన రైతు బంధు సొమ్మును తాము మొన్న చెల్లించామని, అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని విస్మరించి నేడు మొసలి కన్నీరు కారుస్తూ వాళ్ళు ధర్నా చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించారని, రుణ మాఫీ ఎక్కడా గతంలో చేయలేదని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రైతులకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు.

దీపావళి నుంచి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది రైతులకు దాదాపు 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. గతంలో




ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదని, రైతు సంక్షేమం కోసం ఒక రూపాయి ఎక్కడా ఖర్చు చేయలేదని అన్నారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, పేదలు సంతోషంగా ఇందిరమ్మ ఇండ్లలో ఉండేలా చూస్తామని, కాలనీలలో నూతనంగా చేపట్టే సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు పక్కాగా నిర్మించాలని, మనం కోట్ల రూపాయల ఖర్చు పెట్టి చేసే పనులు ప్రజలకు శాశ్వతంగా, సౌకర్యవంతంగా ఉండాలని మంత్రి అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ,ఆదివారం శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను రెండు కోట్ల నిధులతో చేపడుతున్నామని, దీనికి వర్క్ ఆర్డర్ అందించామని, రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని అన్నారు. 16వ డివిజన్ లో దాదాపు 1500 కుటుంబాలకు వరద పరిహారం అందించామని, పెండింగ్ లో ఉన్న మిగిలిన కుటుంబాలకు వారం రోజులలో అందిస్తామని, జాబితాలో పేర్లు లేని కుటుంబాల కోసం సర్వే నిర్వహిస్తున్నా మని, వరదల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి సహాయం అందిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఆర్డీఓ జి. గణేష్, 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వేంకటేశ్వర్లు, నగర పాలక సంస్థ కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోసకారి సర్కారు

**ఇల్లెందు/**

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు మోసకారితనం మరోసారి బయటపడిందంటూ రైతులు, బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. రైతుభరోసా పేరిట ముమ్మాటికీ మోసమే చేసిందని, మంత్రి తుమ్మల వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని తేల్చిచెప్పారు. వానకాలం రైతుభరోసా ఇవ్వబోమని, యాసంగిలో కూడా పంట వేసిన రైతులకే ఇస్తామని, అది కూడా సబ్ కమిటీ నివేదిక వచ్చాకే చెల్లిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై ఉమ్మడి ఖమ్మం జిల్లా అన్నదాతలు భగ్గుమన్నారు.

ఇదే అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పలు మండలాల్లో ఆదివారం ఆందోళనలు నిర్వహించారు. మణుగూరులో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇల్లెందు, టేకులపల్లి మండలాల్లో జరిగిన ధర్నాల్లో మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇల్లెందు, టేకులపల్లి, ముదిగొండ, మధిర, బోనకల్లు, ఎర్రుపాలెం, మణుగూరు, నేలకొండపల్లి మండలాల్లో జరిగిన ఆందోళనల్లో బీఆర్ఎస్ నేతలు మాట్లాడారు. ఇప్పటికే రుణమాఫీ విషయంలో కర్షకులను వంచించిన కాంగ్రెస్ సర్కారు ఇప్పుడు రైతుభరోసా విషయంలోనూ మరోసారి మోసం చేసిందని విమర్శించారు.

**రెండు సీజన్లవీ ఇవ్వాల్సిందే..**

రాష్ట్రంలోని రేవంత్ సర్కారు హామీలను అమలు చేయకుండా అన్నదాతలకు నయవంచనకు గురిచేసిందని రైతులు, బీఆర్ఎస్ నాయకులు దుయ్యబట్టారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేల చొప్పున నిర్విరామంగా రైతుబంధు ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు ఇస్తామంటూ ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ సర్కారు ఇప్పుడు మొత్తానికే ఇవ్వకుండా ఎగనామం పెడుతోందని ధ్వజమెత్తారు. గడచిన వానకాలం రైతుభరోసా ఇవ్వబోమంటే తాము ఊరుకోబోమని తేల్చిచెప్పారు. సబ్ కమిటీ నివేదిక వచ్చాకే యాసంగి సాయం అందిస్తామంటే సహించబోమని స్పష్టం చేశారు. గడిచిన వానకాలం, రాబోయే యాసంగి సీజన్లకు కలిపి రెండు విడతల పంటల సాయం కలిపి రూ.15 వేలను ఒకేసారి రైతుల ఖాతాల్లో జమ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.

**హామీ ప్రకారం ఇవ్వాల్సిందే: హరిప్రియ**

ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాల్సిందేనని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ డిమాండ్ చేశారు. రైతుల సాక్షిగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, మంత్రి తుమ్మల వ్యాఖ్యలే ఇందుకు సాక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు..**

వానకాలం రైతుభరోసా పంటల సాయం ఇవ్వబోమంటూ మంత్రి తుమ్మల చేసిన వ్యాఖ్యలపై ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భగ్గుమన్నారు. ఎక్కడికక్కడ ఆందోళనలు, ధర్నాలు, రాసార్తోకోలు నిర్వహించారు. టేకులపల్లి బస్టాండ్ సెంటర్‌లో, ఇల్లెందు జగదాంబ సెంటర్‌లో, ముదిగొండ బస్టాండ్ సెంటర్‌లో, మధిర మండల కేంద్రంలో, ఎర్రుపాలెం మీనవోలు సెంటర్‌లో, బోనకల్లు ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణంలో ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించారు. మణుగూరులో ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నేతలు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని పీఎస్‌కు తరలించారు.

# కరీంనగర్‌లో ఎన్నికల సందడి

**కరీంనగర్ :** తెలంగాణలో మరో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక రాబోతుంది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్‌కు త్వరలోనే నోటిఫికేషన్ రాబోతుంది. అయితే ఇప్పటికే పార్టీలు, పలువురు ఆశావహులు ప్రచారంలో బిజీగా ఉన్నారు. బీఆర్ఎస్ మాత్రం కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటులో పోటీపై డైలమాలో ఉన్నట్లు తెలుస్తోంది.లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి..వరంగల్ గ్రాడ్యుయేట్ బైపోల్‌లో ఓటమి తర్వాత పరిస్థితుల నేపథ్యంలో పోటీ చేయాలా వద్దా అని ఆలోచిస్తున్నట్లు టాక్. పోటీ చేస్తే ఎలా ఉంటుంది.? గెలుపు అవకాశాలు ఉన్నాయా.? ఓడితే పార్టీపై ఎలాంటి ప్రభావం ఉంటుందనే దానిపై పక్కాగా సర్వేలు చేస్తోందట.ఎమ్మెల్సీ బరిలో నిలవకపోతేనే బెటరనే భావనలో గులాబీ పెద్దలు ఉన్నట్లు టాక్. ఆశావహులు మాత్రం పోటీ చేస్తేనే సత్తా చాటుకోవచ్చుని..మొదటి నుంచి కారు పార్టీకి కలిసి వచ్చిన కరీంనగర్ స్థానంలో మళ్లీ పాగా వేయడం ద్వారా పూర్వవైభవం తెచ్చుకోవచ్చని పార్టీ పెద్దలను కోరుతున్నారట. ఎవరెన్ని చెప్పినా గులాబీబాస్ కేసీఆర్ మదిలో ఏం ఉందన్నది మాత్రం అంతుచిక్కడం లేదంటున్నారు.అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు, బీజేపీ బలమైన అభ్యర్థులను బరిలో దించేందుకు రెడీ అవుతున్నాయి. గతంలో ఈ ఎమ్మెల్సీ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు వరుసపెట్టి గెలిచారు. నారదాసు లక్ష్మణ్, స్వామిగౌడ్..ఇలా వరుసగా బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తూ వచ్చారు. అయితే తెలంగాణ ఆవిర్భావం తర్వాత జరిగిన ఎన్నికల్లో మాత్రం కారు పార్టీ అధికారికంగా అభ్యర్థిని బరిలో దింపలేదు. స్వతంత్ర అభ్యర్థి, ఉద్యోగ సంఘం నేత చంద్రశేఖర్‌గౌడ్‌కు మద్దతు తెలిపింది.ఆ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలిచారు. అలా బీఆర్ఎస్ కంచుకోటను కైవసం చేసుకున్న కాంగ్రెస్.. ఈసారి ఎలాగైన సిట్టింగ్ స్థానాన్ని తిరిగి దక్కించుకోవాలని పావులు కదుపుతోంది. ఇక కేంద్రమంత్రి సంజయ్‌తో పాటు ముగ్గురు ఎంపీలు రఘునందన్‌రావు, అరవింద్, నగేష్‌లతో పాటు ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్న పట్టభద్రుల నియోజకవర్గాన్ని



ఎలాగైనా గెలిచి తీరాలని బీజేపీ వ్యూహ రచన చేస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికల్లో బోణీనే కొట్టలేదు. ఇక వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చినా గెలువ లేకపోయింది. దీంతో కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎన్నిక బీఆర్ఎస్‌కు సవాల్‌గా మారింది. దీని పరిధిలోనే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుల నియోజకర్గాలు కూడా ఉన్నాయి.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిస్తే పార్టీ బలోపేతానికి దోహద పడుతుందని కొందరు నేతలు అంటున్నారు. కానీ మరోసారి ఓటమి పాలైతే పార్టీ జనాల్లో పలుచనపడే అవకాశం ఉందన్న చర్చ ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో సాహసం చేయడం ఎందుకనేది అధినేత ఆలోచనగా తెలుస్తుంది.పోటీ విషయం లో అధిష్టానం డైలమాలో ఉన్నప్పటికీ ..కరీంనగర్ మాజీ మేయర్, రవీందర్ సింగ్ మాత్రం పోటీకి రెడీ అయిపో తున్నారు. కేసీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే రంగంలోకి దిగాలని ఆసక్తిరేపుతోంది. మరికొందరు తటస్థులు , డాక్టర్లు, టీచర్లు కూడా బీఆర్ఎస్ టిక్కెట్ ప్రయత్నం చేస్తున్నారు.అయితే కేసీఆర్‌కు సన్నిహితుడిగా ఉండే రవీందర్‌సింగ్ పోటీకి సిద్ధం అవుతుండటం కరీంనగర్ రాజకీయాన్ని కాకపుట్టిస్తోంది. కేసీఆర్ నో అంటే..రవీందర్ సింగ్ ఏం చేస్తారన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. ఇంతకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బరిలో నిలుస్తుందా.? తప్పుకుంటుందా.? అనేది మాత్రం నోటిఫికేషన్ వస్తేనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.